SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 36 | గురువారం, 25 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల:5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 36 | THURSDAY, JUNE 25, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు

- లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

2



# తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం సమీక్ష

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సవిక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యానాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సవిక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆరఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక మిగతా 2లో..



## ఏపీలో మొదలైన సువర్ణాధ్యాయం

- రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది
- జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయి
- భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుంది
- శరవేగంగా సీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం
- గొడ్డలి పార్టీ కుల రాజకీయాలతో అప్రమత్తంగా ఉండాలి
- జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు

**కర్నూలు, (వార్త వేదిక సూర్య):**

ఏపీలో సువర్ణ అధ్యాయం మొదలైందని.. రాయలసీమ రతనాలసీమగా మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం జొన్నగిరిలో గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయన్నారు. గతంలో జొన్నగిరిని స్వర్ణగిరిగా పిలిచేవారని.. మన దగ్గర కూడా బంగారం ఉత్పత్తి కాబోతోందని తెలిపారు. భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుందని వెల్లడించారు. ఒకప్పుడు కెజిఎఫ్... ఇప్పుడు జెజిఎఫ్ అని ముఖ్యమంత్రి అన్నారు. చమురు తర్వాత దేశంలో ఎక్కువ దిగుమతి అయ్యేది బంగారమే అని తెలిపారు. రాయలసీమలో సిరులు పండించేందుకు శరవేగంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి మిగతా 2లో..

## పేదల ప్రభుత్వం

- ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు
- బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే
- ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, (వార్త వేదిక సూర్య):**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కు చెదరలేదని గుర్తుచేశారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మిగతా 2లో..



## తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాలు

- గతంలో ఒకే కార్పోరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు
- ఈ యేడు మూడు కార్పోరేషన్ల పరిధిలో నిర్వహణ
- అన్ని శాఖలు సమన్వయంతో బోనాలను విజయవంతం చేయాలి
- భక్తులకు సౌకర్యాల కల్పనతో పటిష్ట చర్యలు చేపట్టాలి
- ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ.20 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచఆర్ డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, మిగతా 2లో..



## రాజకీయాల్లో మహిళలపై వివక్ష

- ఆడవాళ్లు రాజకీయల్లోకి వస్తే టార్గెట్
- ఇప్పటికీ ప్రపంచంలో లింగ వివక్ష

2 లో..



## రేవంత్ రెగ్యులర్ సీఎం కాదు

- కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం
- జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం
- సత్తుపల్లి పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజం

2 లో..

## మీరు ఇవ్వరు.. వసూలు చేసుకోనివ్వరు!

- ప్రైవేటు కాలేజీలు ఎలా నడవాలి?
- ఫీజు బకాయిల్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు?
- నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమచేయడంపై స్పష్టత ఇవ్వండి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

'కాలేజీ యాజమాన్యాలకు విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ ఫీజు బకాయిలు ఇవ్వరు. విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు కాలేజీలు ఎలా మనుగడ సాగిస్తాయి? కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఎలా ఇస్తాయి?' అని హైకోర్టు ప్రభుత్వాన్ని నిలదీసింది. ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రభుత్వం రెండు వారాల గడువు కోరగా అందుకు హైకోర్టు నిరాకరించింది. మే 4వ తేదీన తాము ఆదేశాలు జారీ చేస్తే ఇప్పటి వరకు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించింది. పాత బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారన్న దాంతోపాటు, కొత్తగా ప్రభుత్వం అమలు చేయతలపెట్టిన 'నేరుగా విద్యార్థి ఖాతాలో ఫీజు జమ చేసే విధానం'పై కూడా గురువారం స్పష్టత ఇవ్వాలని పేర్కొంది.



### కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వానికి మిగతా 2లో..



## 'సర్' ప్రకియలో పేరు తొలగిస్తే వారికి రేషన్ ఇవ్వరా?

- రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

2 లో..

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చాం

- అందుకే ప్రజలతో ముఖాముఖిలో దరఖాస్తులు రావట్లేదు
- 2 లక్షల కొత్తపెన్షన్లకు త్వరలో లబ్ధిదారుల ఎంపిక
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**



'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం ఒక్క దరఖాస్తూ రాలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తమ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చిందని, అందువల్లే రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు రావట్లేదని పేర్కొన్నారు. కొత్త పెన్షన్లు, భూ సమస్యలపైనే దరఖాస్తులు వస్తున్నాయని చెప్పారు. గాంధీభవన్‌లో బుధవారం నిర్వహించిన 'ప్రజలతో ముఖాముఖి'లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని, ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కొ త్తగా 2 లక్షల పెన్షన్లను మంజూరు చేసిందని, వీటికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక త్వ రలోనే జరుగుతుందని వెల్లడించారు. హైదరాబాద్‌లో కొత్తగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు తాము సిద్ధం గా ఉన్నామన్నారు. తెలంగాణ కోటా మేరకు ఎరువులు, ముఖ్యంగా యూరియాను సరఫరా చేసే బాధ్యత కేంద్రానిదేనని, రాష్ట్రంలోని బీజేపీ నాయకత్వం ఆ దిశగా ఒత్తిడి తెస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కోటా మేరకు ఎరువులు సరఫరా చేయకుంటే బీజేపీ నేతల ఇళ్ల ఎదుట ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం, 25 జూన్, 2026
సంపుటి:2 | సంచిక: 36
Follow:



# నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు

నల్లగొండ, (వార్త వేదిక సూర్య):

నల్లగొండలో సిటీ బస్సు సేవలను రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. బుధవారం కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తొలుత 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు‘ఎస్ఎల్‌బీసీ మార్గంతో పాటు ధర్వేశిపురం నుండి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నల్లగొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీ వద్ద పెట్రోల్ పంపు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త కౌంటర్లు, వెయిటింగ్ గా‘ర్డన్, బాత్రూంలు, టాయిలెట్లు, ఆధునిక ఎ‘లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.౫ కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి రూ.83 కోట్ల రూపాయలతో తాగునీటి శుద్ధి (వాటర్ ఫిల్టర్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మోడల్ సిటీగా రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆర్టీసీ ఆరఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అవిర్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీ టీసీ మోహన్ రెడ్డి, కార్పొరేటర్ కవిత, రమేశ్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మహిళల పట్ల వివక్ష

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాజకీయాల్లో ఏది మాట్లాడినా తన విద సోషల్ విడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేస్తున్నారని టీఆరఎస్ చీఫ్ కవిత అన్నారు. ఆడవాళ్లు రాజకీయాల్లోకి వస్తే ఇలానే టార్గెట్ చేస్తారనే భావనతోనే కొందరు కావాలనే ఈ ట్రోలింగ్స్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. ఇప్పటికీ ప్రపంచంలో లింగ వివక్ష కొనసాగుతోంది. అనేక రంగాల్లో మగవారికే ప్రాధాన్యత లభిస్తోంది’ అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో కులాల కంటే.. మగవారి కులం, ఆడవారి కులం అనే రెండు మాత్రమే ఉన్నాయనిపిస్తోందని కవిత వ్యాఖ్యానించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన వేట విమెన్ ఎంపవర్‌మెంట్ సమ్మిట్‌లో మాట్లాడిన కవిత.. సమాజంలో, రాజకీయాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై ఆమె ఎమోషనల్ అయ్యారు. తెలంగాణ వచ్చాక పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ తెచ్చుకున్నా.. ఇప్పటికీ అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. జీన్‘జెడ్ జనరేషన్‌లోనూ అమ్మాయిలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, మహిళలు ఎదగాలని చూస్తే వెంటనే తొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఐటీ, బ్యాంకింగ్, విడియా రంగాల్లో ఎంత సత్తా చాటుతున్నా.. పెళ్లి, కుటుంబ బాధ్యతల వల్ల మళ్లీ కెరీర్‌ను మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తోందని, అందుకే మహిళలకు ప్రభుత్వాలు, కుటుంబం, సమాజం సపోర్ట్ ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలపై కవిత షాకింగ్ గణాంకాలను బయటపెట్టారు. 2026 లో కూడా తెలంగాణ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని.. పెళ్లిఅయిన 15-19ఏళ్ల మధ్యలోనే అమ్మలవుతున్న టీనేజర్ మదర్స్ గ్రావిణ ప్రాంతాల్లో 7.2 శాతం ఉంటే, హైదరాబాద్ లాంటి మహానగరంలోనే 2.5 శాతం మంది ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థినులకు పిలుపునిస్తూ.. సోషల్ విడియాలో లైకులు, ఫాలోవర్స్ రాలేదని నిరుత్సాహపడొద్దని, మహిళలంతా ఒక మంచి టా‘ర్గెట్ పెట్టుకొని, దాన్ని సాధించే దిశగా బలమైన గొంతుకతో ముందుకు సాగాలని కవిత పిలుపునిచ్చారు.

# తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సీఎం సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా 1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది. అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను,



ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సవిక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.

# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్/బీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‘ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ విటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొ‘టటెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్టతో కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు‘భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ద్వారా బోనాల ఉత్సవాలు జరిగే ప్రాంతాలకు రాష్ట్రం నలుమలల నుంచి తాకిడి వుండే పరిస్థితుల నేపథ్యంలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల నిధులు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.౨౦ కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

# ‘సర్’లో పేరు తొలగిస్తే వారికి రేషన్ ఇవ్వరా?

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎసఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్. ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆరఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సింగరేణి సంస్థ మరియు దాని యాజమాన్యంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో బీఆరఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీయడంతో సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమన్‌పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం బాల్క సుమన్‌కు రూ. ౨౫ వేల వ్యక్తిగత బాండ్‌తో పాటు, ఇద్దరి పూచీకత్తు సమర్పించాలనే నిబంధనపై బెయిల్ లభించింది. వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్ట్ భయం లేకుండా ఈ బెయిల్ నిర్ణయం ఆయనకు పెద్ద ఉపశమనాన్ని కలిగించింది. కోర్టు విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని, దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది.

# ఏపీలో మొదలైన సువర్ణాధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)

అవుతుందని తెలిపారు. ప్రస్తుతం 400 కిలోల సామర్థ్యంతో బంగారం ఉత్పత్తి అవుతుందని, భవిష్యత్‌లో 1000 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. రెండో యనిట్‌తో కలిపి 50 టన్నుల బంగారం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇప్పటికే 800 మందికి ఉద్యోగాలు లభించాయని.. త్వరలో మరో 1500 మందికి ఉపాధి లభించనుందన్నారు. భవిష్యత్‌లో 5 వేల మందికి స్వర్ణగిరి గోల్డ్ మైన్స్‌లో ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని అన్నారు.రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం అని అన్నారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైంది. భవిష్యత్తులో



వెయ్యి కిలోలకు చేరుతుంది. ఇప్పటికే 400 ఉద్యోగాలు వచ్చాయి. త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తాం. భవిష్యత్తులో 5వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుంది. జొన్నగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుంది. ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజిన్‌గా మారుతుంది. ఇక్కడ నగల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారింది. రాయలసీమకు ఇన్ని పరిశ్రమలు వస్తాయని అనుకున్నారా?దేశంలోనే అతిపెద్ద డ్రోన్ సిటీ కర్నూలులో వస్తోంది. వీలైనంత త్వరగా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తాం. 2028 నాటికి రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ప్రారంభిస్తాం అన్నారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. వేంకటేశ్వరస్వామికి అపచారం జరిగితే శిక్షించాలా..లేదా? స్వామివారి ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారు. ఇప్పుడు దేవుడి దగ్గరకు వెళ్లి దండాలు పెడుతున్నారు. దేవుడిని నమ్మే ఏ వ్యక్తి కూడా వాళ్లను క్షమించడు. ప్రజలకు ఏవిధంగా మంచి చేయాలనేదే నా ఆలోచన. గొడ్డలి పార్టీ విషాన్ని చిమ్ముతోంది. నేరాలు చేయడంలో ఆ పార్టీ నేతలు సమర్థులు. సాయికృష్ణ ఘటనకు కూడా కులం రంగు పులిమారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై నోరుపారేసుకుంటున్నారు. అలాంటి వారి నోరు మయించే శక్తి మాకుంది. మెగా డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత పేపర్ లీకైందని ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై చర్చకు రమ్మని మంత్రి లోకేశ్ సవాల్ విసిరితే రాలేదు. ఎన్నికల్లో హావి ఇవ్వకపోయినా దాదాపు 11వేల మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు తీసుకొచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపాం‘ అని చంద్రబాబు అన్నారు. కులమతాల పేరుతో గొడ్డలి పార్టీ విషం చిమ్ముతోందన్నారు. నేరాలు, ఘోరాలు చేసి రాజకీయ రంగు పులుముతున్నారన్గ్రీర్ అయ్యారు. రప్పా రప్పా రాజకీయం తప్ప గొడ్డలి పార్టీ చేసిందేవిలేదన్నారు. మళ్లీ వస్తాం.. గొడ్డలితో రప్పా రప్పా ఆడిస్తామంటున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మీరు ఇవ్వరు.. వసూలు చేసుకోనివ్వరు!

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేయాలని, విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 7పై స్టే విధించాలని కోరుతూ 89 ప్రైవేటు ఇంజినీరింగ్ తదితర కాలేజీలు హైకోర్టులో గతంలో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రైవేటు కాలేజీలు నేరుగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవచ్చంటూ ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. జీవో ౭పై స్టే కూడా విధించింది. కాగా బుధవారం ఈ పిటిషన్లు మరోసారి జస్టిస్ శ్రీదేవి ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. ప్రైవేటు కాలేజీల తరపున న్యాయవాదులు ఎల్ రవిచందర్, సుబ్రమణ్యం శ్రీరాం, తరుణ్ జీ రెడ్డి, సాహిల్‌రెడ్డి వాదనలు వినిపించారు. విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా, ఫీజులు వసూలు చేయవద్దంటూ ప్రభుత్వం కొత్తగా జీవో నెంబర్ 7ని జారీ చేసిందని తెలిపారు. ఇది కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనన్నారు. కొత్తగా అడ్మిషన్లు పొందుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అలాట్‌మెంట్ లెటర్స్ జారీ చేస్తోందని.. అందులో విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంటోందని గుర్తు చేశారు. ప్రభుత్వ న్యాయవాది.. కౌంటర్ దాఖలుకు ప్రభుత్వానికి రెండువారాల గడువు ఇవ్వాలని కోరారు. దీనికి నిరాకరించిన ధర్మాసనం.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినా ప్రభుత్వం మళ్లీ కొత్త జీవోలు ఎలా ఇస్తుందని ప్రశ్నించింది. విచారణను గురువారానికి వాయిదా వేసింది.




# రేవంత్ రెగ్యులర్ సీఎం కాదు

ఖమ్మం, (వార్త వేదిక సూర్య):

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆరఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆరఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆరఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరిలోని నీటిని ఒడిసిపట్టి మొత్తం సస్యశ్యామలం కావాలి.. ఖమ్మం జిల్లా రూపు రేఖలను మార్చాలనే ప్రయత్నం కేసీఆర్ బలంగా చేశారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞంలో భాగంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ అనే రెండు ప్రాజెక్టులకు రాళ్లు వేసి పోయారు. కానీ చేసింది పెద్దగా ఏం లేదు. కానీ కేసీఆర్ ఎవరో సంబంధం లేని నాయకుల పేర్లు ఎందుకని ఆలోచన చేసి వి జిల్లా మొత్తం తెలంగాణకు ఆరాధ్య దైవమైన భద్రాద్రి సీతారామ స్వామి వారి పేరు విద సీతారామ ప్రాజెక్టు అని పెట్టి మన జిల్లాకు 7 లక్షల ఎకరాలకు.. కొత్తగా నాలుగురన్నర లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు.. ఎన్ఎస్‌పీల కింద కాలువల కింద ఉండే వ్యవసాయాన్ని స్థిరీకరించడానికి 2.50 లక్షల ఎకరాలకు మొత్తంగా 7 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. అందులో వి సత్తుపల్లిలో 90 వేల ఎకరాల స్థిరీకరణ 40 వేల ఎకరాలు మొత్తం కలిపి లక్షా 30 వేల ఎకరాలు సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మొట్టమొదటి ఫలితం అందుకునే నియోజకవర్గం వి సత్తుపల్లి అని కేటీఆర్ అన్నారు. ఒకటి రెండు కాదు దాదాపు 10 వేల కోట్ల రూపాయలతో ప్రారంభమైంది సీతారామ ప్రాజెక్టు. అందులో 8 వేల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వమే ఖర్చుపెట్టింది. అంటే 80 శాతం నిధులు మనం ఇప్పటికే ఖర్చుపెట్టాం. మరి ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మొత్తం కాంగ్రెస్‌కే గెలుపు అందించిన తర్వాత వాళ్లు మనకేం ఇచ్చారు.. ఇవాళ ఖమ్మం జిల్లా రైతులు ఆలోచన చేయాలి. జిల్లా నుంచి ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, రెవెన్యూ మంత్రి.. ముగ్గురు మంత్రులున్నారు. పవర్‌ఫుల్ పోర్ట్‌పోలియోల్లో ఉన్నారు.. పవర్ అంతా ఖమ్మం జిల్లాలోనే ఉందట. కానీ ఖమ్మం జిల్లా ప్రజలకు ఏం ఒరిగింది. ఖమ్మం జిల్లా రైతులకు ఏం జరిగింది.. దయచేసి విరు ఆలోచించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.




# అనుమతులు లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

**- ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీని అరికట్టాలి**



చౌటుప్పల్ జూన్ 24 వార్తావేదిక సూర్య

చౌటుప్పల్ మండల కేంద్రంలోని పీబీ గార్డెన్‌లో అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ , పల్లె మధు, దిండు భాస్కర్, నలపరాజు రమేష్, కట్టెల లింగస్వామి, బండిగారి శ్రీధర్ ,మాట్లాడారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న ఫీజుల దోపిడీ, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలు, విద్యాహక్కు చట్టం అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారం వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యాహక్కు చట్టం--2009ను ప్రైవేట్ విద్యాసంస్థలు తుంగలో తొక్కుతూ విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, రవాణా ఛార్జీలు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో ఇష్టారాజ్యంగా వేలాది రూపాయలు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు.

మండలంలో అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ అనుమతులు, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు లేకుండా పాఠశాలలను నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని అన్నారు. ఇలాంటి పాఠశాలలను గుర్తించి వెంటనే గుర్తింపు రద్దు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యాహక్కు చట్టం (ఞజు) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కల్పించాల్సిన 25 శాతం ఉచిత సీట్ల అమలులో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అర్హులైన విద్యార్థులకు ఉచిత విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల అక్రమాలను అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, కొందరు అధికారులు యాజమాన్యాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని సమావేశం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యత నిర్ధారణ అయితే వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశం ప్రధాన డిమాండ్లు

- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి.
- అడ్మిషన్, ట్యూషన్, రవాణా మరియు ఇతర అదనపు ఫీజుల వసూళ్లపై నియంత్రణ విధించాలి.
- పాఠశాలల ఫీజు నిర్మాణాన్ని పారదర్శకంగా ప్రజలకు ప్రకటించాలి.
- అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపును వెంటనే రద్దు చేయాలి.
- ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- విద్యాశాఖ ప్రత్యేక బృందాలతో అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలి.
- ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ప్రైవేట్ పాఠశాలలకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.
- మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పనితీరుపై విచారణ జరిపి బాధ్యత నిర్ధారణ అయితే వెంటనే సస్పెండ్ చేయాలి.
- విద్యాహక్కు చట్టం (ఞజు) ప్రకారం 25 శాతం ఉచిత సీట్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.
- అర్హులైన పేద విద్యార్థులకు ఉచిత విద్య అందేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వం వెంటనే స్పందించి పై డిమాండ్లను అమలు చేయకపోతే విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, తల్లిదండ్రుల సంఘాలతో కలిసి మండల, జిల్లా స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమావేశం హెచ్చరించింది.

ఈ కార్యక్రమంలో ఒంటెద్దు లింగస్వామి, ఖయ్యూం,రాఘవ, ఇర్ఫాన్, పందుల శరత్, లింగస్వామి, గంగాదేవి శివ, అత్తు, చింటూ, మాజీ రెడ్డి సాయి, శ్యాంసుందర్, చిలువేరు సైదులు, శివ, పల్చం శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**



చౌటుప్పల్ జూన్ 24 వార్తావేదిక సూర్య

విద్యార్థులు ఇష్టపడే చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ తంగడపల్లి పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి 10వ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మద్దుగాని మాస్విని కి 562 మార్క్ వచ్చినందుకు 3116 రూపాయలను మరియు రెండవ బహుమతి నూతలపాటి మాధురి గారికి 1116 రూపాయలను నగదు బహుమతి ప్రోత్సాహాన్ని తంగేడి పల్లి పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు మోట సత్తయ్య ఈ నగదు బహుమతిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి భార్గవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ఉప్పు వెంకటయ్య కౌన్సిలర్స్ ఆలే చిరంజీవి రాజారత్నం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ఓదరి పద్మ మరియు శ్రీకాంత్ స్వామి అచ్చయ్య మోహన్ రెడ్డి వెంకటయ్య కిషోర్ శ్రీరాములు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

రాజాపూర్, వార్తా వేదిక సూర్య:

మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలం నర్సింగ్ తండా గ్రామ పంచాయతీలోని దేవుళ్ళ తాండకి చెందిన సభవత్ తావూర్య నాయక్ కూతురు శిరీష వివాహానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చింోడ్ అభిమన్యు రెడ్డి .

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్ శ్రీను నాయక్,ఉప సర్పంచ్ యాదగిరి,మాజీ సర్పంచ్ కుమారుడు నర్సింహ్మా నాయక్,వార్డ్ సభ్యులు నారు నాయక్,మాజీ వార్డ్ సభ్యులు చెన్నయ్య,లక్ష్మయ్య,అభిమన్యు యువసేన సభ్యులు వెంకట్ రాథోడ్,అంజయ్య,రాము,దిప్ల నాయక్,తావూర్య నాయక్,తండావాస్తవ్యులు మరియు బీఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం




**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జైపాల్ రెడ్డి ఎన్నిక**

రాజేంద్రనగర్, జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :

కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనకు మరింత బలోపేతంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఉ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 4వ రాష్ట్ర మహాసభలు కాటేదాన్‌లోని టీఎల్ఎం గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం మాట్లాడిన జైపాల్ రెడ్డి, తనపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు మూడో పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, ఎన్ఎంఆర్ కార్మికుల మరణానంతరం వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని, సంఘ ప్రయోజనాల కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి. ఆనంద్, సాయిలు, రాజు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి -- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని కిస్మత్‌పూర్ డిఫెన్స్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ గణేశ రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని, సమాజంలో ఐక్యత, సామరస్య భావాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆలయ వార్షికోత్సవం సందర్భంగా డిఫెన్స్ కాలనీ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# నేటి నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రారంభం

**- ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**- ఇంటింటికీ బీఎల్ఓలు.. ఓటర్ల వివరాల ధృవీకరణకు ప్రత్యేక డ్రైవ్**

రాజేంద్రనగర్, జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం, అనర్హుల పేర్లు తొలగించబడటం, ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాల సవరణ, పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాల్లోని పొరపాట్ల సరిదిద్దడం వంటి ప్రక్రియలు చేపట్టబడతాయి. ఎన్నికల సమయంలో పారదర్శకత, నిష్పక్షపాత విధానం, విశ్వసనీయత పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించనుంది. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారు. ఓటరు జాబితాలో ఉన్న వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు. ప్రజలు బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించి సరైన సమాచారం




ఇవ్వాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు. ప్రత్యేకించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తమ పేర్లను తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి. అలాగే ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలి. పేరు లేకపోయినా, చిరునామా మారినా, పేరులో లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలు లేదా ఎన్నికల సంఘం సూచించిన ఇతర పత్రాలను అవసరాన్ని బట్టి సమర్పించాల్సి ఉంటుంది. ప్రజలు ముందుగానే సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

ఓటరు జాబితా కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి పునాది. ఒక అర్హుడైన పౌరుడు ఓటు హక్కును కోల్పోకుండా చూడడం ఎంత ముఖ్యమో, అనర్హుల పేర్లు జాబితాలో లేకుండా చూడడం కూడా అంతే ముఖ్యం.

అందువల్ల ఈ కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో కాకుండా ప్రజాస్వామ్య బలోపేతానికి చేపట్టిన పరిపాలనా ప్రక్రియగా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజలందరూ బీఎల్ఓలకు సహకరించి తమ వివరాలను ధృవీకరించుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఖచ్చితమైన ఓటరు జాబితా -- బలమైన ప్రజాస్వామ్యానికి పునాది అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పాల్గొని తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు.



## గద్వాల్ వీవర్స్ సొసైటీ శారీస్‌లో సుమా కనకాల సందడి

హైదరాబాద్ జూన్: వార్తావేదిక సూర్య

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 55లో పెద్దమ్మ తల్లి టెంపుల్ సమీపంలో గద్వాల్ వీవర్స్ సొసైటీ శారీ షాప్‌ను యాంకర్ సుమా కనకాల, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు రాంగోపాల్ అగర్వాల్ ఉ ఆకాష్ అగర్వాల్ కలసి ప్రారంభించారు. భారతీయ చేనేత కళా సంపదను సంరక్షిస్తూ, నేత కార్మికుల జీవనోపాధిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో 1986లో శ్రీరాం గోపాల్ స్థాపించిన గద్వాల్ వీవర్స్ సొసైటీ నాలుగు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోంది. గద్వాల్ ప్రాంతానికి చెందిన సాంప్రదాయ నేయకళను పరిరక్షిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ చేనేత సంప్రదాయాలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. సాంప్రదాయంగా గద్వాల్ చీరలు స్వచ్ఛమైన పత్తితో మాత్రమే నేయబడేవి. కాలానుగుణంగా వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని, సంప్రదాయ నైపుణ్యాన్ని కొనసాగిస్తూ సిల్క్-కాటన్ గద్వాల్ చీరలు, స్వచ్ఛమైన పట్టు గద్వాల్ చీరలను కూడా ప్రవేశపెట్టారని సుమా తెలిపారు.

## ఐఐటీ నీట్ ఫౌండేషన్ ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణత సాధించిన సోషల్ వెల్ఫేర్ లింగాల విద్యార్థి హరితేజ.



నాగర్ కర్నూల్, వార్తా వేదిక సూర్య :

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ లోని ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులను ఐఐటి నీట్ ఫౌండేషన్ ఎనిమిదవ తరగతి ప్రవేశ పరీక్ష రాయించారు అందులో సోషల్ వెల్ఫేర్ లింగాల విద్యార్థి హరితేజ చిలుకూరు సిఓఇ సోషల్ వెల్ఫేర్ ఎనిమిదవ తరగతి సీటు సాధించడంతో ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులు అభినందించారు.

## రంగారెడ్డి--వికారాబాద్ జిల్లాల సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి: పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్ జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :





భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల నాయకులు, కార్యకర్తల కోసం రాజకీయ శిక్షణ తరగతులను జూన్ 25, 26 తేదీలలో శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ప్రజల ప్రాథమిక ఓటు హక్కును దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే ఎన్నికల నిర్వహణలో బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.జూన్ 25, 26 తేదీలలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం జూన్ 25, 2026
సంపుటి : 2 సంచిక : 36
Follow:





## రాజేంద్రనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల రోప్ ఆపరేషన్

### -- ఫుట్‌పాత్‌లు, రహదారులపై ఆక్రమణల తొలగింపు

**రాజేంద్రనగర్, జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం స్వప్న టాకీస్ నుంచి దుర్గానగర్ జంక్షన్ వరకు రహదారికి ఇరువైపులా ప్రత్యేక "రోప్ ఆపరేషన్" నిర్వహించారు. ఏసీపీ రాజేంద్రనగర్ ట్రాఫిక్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఫుట్‌పాత్‌లు మరియు ప్రధాన రహదారులను ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించారు. ఆపరేషన్ సందర్భంగా సీపీ చట్టంలోని సెక్షన్ 39(బి), సెక్షన్ 41 కింద కేసులు నమోదు చేశారు. ఫుట్‌పాత్‌లు, ప్రధాన రహదా రులను ఆక్రమించిన పుష్‌కార్ట్‌లు, ప్రకటన బోర్డులు, వాహనాలు మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని తొలగించారు. భవిష్యత్తులో ఫుట్‌పాత్‌లు లేదా రహదారులను ఆక్రమించవద్దని వ్యాపారులకు ట్రాఫిక్ పోలీసులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల సౌకర్యార్థం మరియు ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు, ఆపరేషన్లు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సీహెచ్. రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఉప్పర్‌పల్లి ఫీడర్ పరిధిలో నేడు మూడు గంటల విద్యుత్ అంతరాయం: ఏఈ దుర్గాప్రసాద్

**రాజేంద్రనగర్, జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :**




విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల కత్తిరింపు పనుల కారణంగా రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ ఉప్పర్‌పల్లి ఫీడర్ పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ నిర్వహణ పనుల ద్వారా విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించడంతో పాటు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యమని పేర్కొన్నారు. సంబంధిత ప్రాంతాల ప్రజలు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు

# ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



### తోకల శ్రీనివాస్ రెడ్డి : రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై య్యారు . ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యంగా కలిసి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీ యమ న్నారు. ఈ వేడుకను విజయవంతం చేసిన గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్న ఆయన, ఈ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే బొడ్రాయి పండుగను శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామ ప్రజలకు, భక్తులకు బొడ్రాయి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన



### - ఎమ్యునరేటర్ ఫారాల పంపిణీ చేపట్టిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూన్ 24(వార్త వేదిక సూర్య)**
మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు మహ్మద్ గూడా,షాబాజ్ గూడా ప్రాంతంలో స్థానిక నాయకులతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఎమ్యునరేటర్ ఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలకు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ లక్ష్యాలు, ఫారాల వినియోగం, వాటిని సరైన విధంగా ఎలా పూరించాలి అనే అంశాలపై వివరంగా తెలియజేయడం జరిగింది అని తెలిపారు ప్రతి ఓటరు సమాచారం సరిచూసుకోవడం ద్వారా జాబితా మరింత ఖచ్చితంగా తయారవుతుందని ఆమె పేర్కొన్నారు. డా. సామల హేమ గారు మాట్లాడుతూ, ఈ నెల 25 నుండి జూలై 24 వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ) మరియు బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ) సమన్వయంతో ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తూ ఫారాలు పంపిణీ చేసి పూర్తి చేయనున్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి లోపాలు లేకుండా చూడడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు కావడం, అలాగే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు తమ వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన సవరణలు సమయానికి పూర్తి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు జాకీర్,అన్వర్,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు






## దిల్‌సుఖ్‌నగర్ లో నిరుద్యోగులతో బీజేపీ చాయ్ పే చర్చ

### - అసెంబ్లీ ముట్టడికి పిలుపు

**దిల్‌సుఖ్‌నగర్, జూన్ 24 ( వార్త వేదిక సూర్య ) :**



దిల్‌సుఖ్‌నగర్ వద్ద నిరుద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమం మరియు వారికి మద్దతుగా బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు
ప్రభుత్వం ప్రకటించిన 5,000 పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ సరిపోదని, 19,000 ఉద్యోగాలతో కూడిన పూర్తి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు అలాగే, ఎస్ఐ (ా×) మరియు కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచాలని, జీఓ నంబర్ 46ని రద్దు చేయాలని కోరారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణకి వచ్చి, యూత్ డిక్లరేషన్ పేరుతో ఇన్నో హామీలు ఇచ్చి మోసం చేశారాని , తెలంగాణ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను (రెండు లక్షల ఉద్యోగాలు) నెరవేర్చలేదని, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పలువురు నాయకులు ప్రసంగించారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని, వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతానని ఏలేటి మహేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వం దిగి రాకుంటే అసెంబ్లీ ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు, ఉద్యోగాల భర్తీ పైన ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని మరియు నిరుద్యోగుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీకి చెందిన కార్పొరేటర్ మహేశ్వర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ మరియు ఇతర నాయకులు మరియు నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరుద్యోగ జేూజ నాయకులు ఆకాష్, కుమార్, ఇంద్ర, నవీన్ పట్నాయక్, శింబు, శంకర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల మిత్రుడికి కన్నీటి వీడ్కోలు

### సీహెచ్ సత్యనారాయణ అంతిమ యాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భావోద్వేగ నివాళి

**కూకట్ పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**



కూకట్‌పల్లి నియోజకవర్గ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన మాజీ కౌన్సిలర్, మోతీనగర్--అవంతినగర్--తోట ప్రాంతాల అభివృద్ధికి విశేష సేవలు అందించిన సీహెచ్ సత్యనారాయణ ఆకస్మిక మరణం స్థానిక ప్రజలను, రాజకీయ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. చిరకాల మిత్రుడు, రాజకీయ సహచరుడైన సత్యనారాయణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. జీవితాంతం ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమ యాత్ర ప్రారంభం నుంచి చివరి వరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంట నడుస్తూ తన స్నేహబంధాన్ని, మానవీయ విలువలను మరోసారి చాటిచెప్పారు. పాడె మోసి అంతిమ యాత్రలో పాల్గొన్న ఆయన, పీఆర్ నగర్ స్మశాన వాటికలో జరిగిన అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నమ్మిన వారిని ఎప్పటికీ మరవకుండా, కష్టసమయంలో అండగా నిలబడే తన స్వభావాన్ని మరోసారి నిరూపించారని పలువురు నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. సత్యనారాయణ అంతిమ యాత్రలో కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్, మందడి శ్రీనివాసరావు, ఆవుల రవీందర్ రెడ్డి, మాధవరం రంగారావు, ముద్దం నర్సింహా యాదవ్, పగుడాల బాబూరావు, సబిహా గౌసుద్దీన్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, సీనియర్ నాయకులు వీరారెడ్డి, కృష్ణారెడ్డి, అంబటి శ్రీనివాస్, తిరుపతి, అయిలయ్య, సత్యం, జగన్, కన్నయ్య, అబ్బులు, పాతూరు గోపి, బొట్టు విష్ణు, సాయి శ్రీనివాస్, నాని, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని సీహెచ్ సత్యనారాయణకు ఘన నివాళులు అర్పించారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే సత్యనారాయణ మరణం మోతీనగర్, అవంతినగర్, తోట ప్రాంత ప్రజలకు తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన సేవలను ప్రజలు చిరకాలం స్మరించుకుంటారని నివాళుల సందర్భంగా పేర్కొన్నారు.

# యువతే పార్టీకి వెన్నెముక..

### కష్టపడి పనిచేస్తే గుర్తింపు తప్పక లభిస్తుంది టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తే, కష్టాన్ని గుర్తించి అవకాశాలు కల్పించే బాధ్యతను పార్టీ తీసుకుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం ఆధ్వర్యంలో బుధవారం కెపిహెచ్‌బీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ యువ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ రాజకీయ పార్టీకి అయినా యువతే వెన్నెముకగా నిలుస్తుందని, పార్టీ బలోపేతంతో పాటు దేశ అభివృద్ధిలోనూ యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. యువ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు, గౌరవం లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చని, అలాంటి సేవా కార్యక్రమాల ద్వారానే



భవిష్యత్తులో మరిన్ని రాజకీయ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.
తాను కూడా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేయడం వల్లే నేడు ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేసిన బండి రమేష్, పదవులు అడిగి పొందేవి కావని, పనితీరు ఆధారంగానే పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. యువత తమ శక్తి సామర్థ్యాలను ప్రజాసేవకు వినియోగించి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
రానున్న రోజుల్లో పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించిన ఆయన, నియోజకవర్గంలో బండి రమేష్, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ "త్రిబుల్ ఆర్" స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ విజయానికి నేటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యువత ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలను గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు విస్తృతంగా తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి భవ్య, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి రామ్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రమ్య, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక అజయ్‌తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# చీరల పంపిణీ పేరుతో మహిళల గౌరవానికి భంగం కలిగించొద్దు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న చీరల పంపిణీ కార్యక్రమం మహిళల సంక్షేమం కోసం కాకుండా అనవసర వివాదాలకు కేంద్రబిందువుగా మారుతోందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చీరల పంపిణీ పేరుతో మహిళలకు ఐరిష్ పరీక్షలు నిర్వహించడం, ఆధార్ కార్డులను సేకరించడం, చీరలను ఒంటిపై కప్పించి ఫొటోలు తీయడం వంటి చర్యలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళల గౌరవం, వ్యక్తిగత గోప్యతను దెబ్బతీసే విధంగా కార్యక్రమాన్ని అమలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ఉండాలని, కానీ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసే విధానాలు అవలంబించడం సరైంది కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా రాష్ట్రంలోని మహిళలందరికీ అందించామని గుర్తు చేశారు. అప్పుడు ఎలాంటి బయోమెట్రిక్ లేదా ఐరిష్ ధృవీకరణ ప్రక్రియలు లేకుండానే పథకం విజయవంతంగా అమలైందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చీరల పంపిణీ కార్యక్రమంలో ఐరిష్ పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఏమిటో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఆధార్ వివరాలను సేకరించడం, మరోవైపు ఐరిష్ ధృవీకరణ చేయడం, అనంతరం చీరను కప్పుకుని ఫోటోలు తీయించడం వంటి చర్యలను ప్రభుత్వం ఎలా సమర్థిస్తోందో సంబంధిత అధికారులు వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా, చీరల పంపిణీ బాధ్యతలను పొదుపు సంఘాలు, సమైక్య సంఘాలకు అప్పగించడం, ఒకే రకమైన చీరలను పంపిణీ చేసి వాటిని ధరించి సమావేశాలకు హాజరు కావాలని సూచించడం వంటి అంశాలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో మహిళలను రాజకీయ ప్రచార కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం తగదని, మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని మాధవరం కృష్ణారావు కోరారు. మహిళల సంక్షేమం నిజమైన లక్ష్యమైతే, వారికి గౌరవప్రదంగా, ఎలాంటి అవమానకరమైన నిబంధనలు లేకుండా చీరలను పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."మహిళలకు చీరలు ఇవ్వడం స్వాగతించదగినదే... కానీ వారి గౌరవాన్ని దెబ్బతీసే విధానాలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కావు" అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.



## సంక్షేమ సంఘాలు ప్రజల సంక్షేమం, కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలి

### బి.ఆర్.ఎస్.ఎల్.పి.విప్, ఎమ్మెల్యే కె. పి. వివేకానంద గౌడ్

**కుత్బుల్లాపూర్, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** సంక్షేమ సంఘాలు ప్రజల సంక్షేమం, కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని బుధవారం ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజల సంక్షేమం మరియు కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని కమిటీ సభ్యులుకు ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుంచల అజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు టి. విక్రమ్, కోశాధికారి పి. సంపత్ రెడ్డి, కాలనీ ప్రముఖులు చింతకింది వెంకటేష్, మహిపాల్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్, రమేష్, సర్వన్, బ్రహ్మ, సుబ్బారావు, రాజేష్ కుమార్, సతీష్, టి. శ్రీనివాస్, అవినాష్, జి. రాజేందర్ రెడ్డి, సిహెచ్ అశోక్, ఎమ్. వేణుగోపాల్, షేక్ ముబిన్, టి. రవి కుమార్, ఫణీంద్ర, నవీన్, ఎన్. అవినాష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యూరియ బుకింగ్ యాప్ ను రద్దు చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

**గట్టుప్పల జూన్ 24.వార్త వేధిక సూర్య:**



యూరియ బుకింగ్ యాప్ ను రద్దుచేసి పాత పద్ధతిలోనే రైతులకు యూరియా పంపిణీ చేయాలని రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాములు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోకుండా అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించి , సబ్సిడీపై ఎరువులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రైతుల పెట్టుబడి సాయం కు అందించే రైతు భరోసా ను పంట సాగుకు ఉపయోగపడే విధంగా వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. నా బర్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలను ఇచ్చి, రెండు లక్షల లోపు పెండింగ్ లో ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాపల మారయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ , రైతు సంఘం మండల అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి , ఖమ్మం రాములు, చేనేత రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం , ప్రజాసంఘాల నాయకులు పెదగాని నరసింహ ,
ఖమ్మం రాములమ్మ , పర్సగొని రాములు ,తోటి రాములు , దూడల నరసింహ ,తదితరులు పాల్గొన్నారు

## ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి :మండల తాసిల్దార్ మన్నే నరేందర్

**దేవరకొండ జూన్ 24 (వార్త వేదిక సూర్య):-** కొండమల్లేపల్లి మండల పరిధిలోని బి ఎల్ ఎ మరియు బిఎల్ఓ లకు స్థానిక రైతు వేదిక కార్యాలయంలో సర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వచ్చే నెలలో నిర్వహించబోయే సర్ కార్యక్రమాన్ని ఏ విధంగా చేపట్టాలో బి ఎల్ ఏ మరియు బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల తహసిల్దార్ మన్నె నరేందర్ ఎలక్షన్ డిటి ప్రశాంత్ ఆర్ ఐ శ్రీనివాస్, ఆంజనేయులు, మాస్టర్ ట్రైనర్లు కట్టెబోయినశ్రీనివాసులు, బి ఎల్ ఎ మరియు బిఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేవినగర్‌లో భక్తి వెల్లువలు..



కట్ట మైసమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, జూన్ 24 (వార్త వేదిక సూర్య):** కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దేవినగర్‌లో వెలసిన గ్రామదేవత శ్రీ నల్లచెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేద మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు పుష్కలంగా పండాలని కోరుకున్నాను. రైతుల కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరియాలని, వ్యవసాయం లాభసాటిగా మారాలని అమ్మవారిని ప్రార్థించాను. కూకట్‌పల్లి ప్రజలకు రక్షణగా నిలుస్తూ నల్లచెరువు కట్టను కాపాడుతున్న మైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల పట్ల ప్రజల విశ్వాసం, భక్తి సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ఇటువంటి ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేవినగర్ ప్రజలు ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక నాయకులు, భక్తులు, దేవినగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోగా, భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందారు. కట్ట మైసమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం దేవినగర్‌లో భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచి స్థానిక ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఢిల్లీ రమేష్



**దేవరకొండ జూన్ 24 (వార్త వేదిక సూర్య):-** కొండమల్లెపల్లి పట్టణంలోని కేఎం ఆర్ గార్డెన్స్‌లో కర్నాటిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన విజయ కుమారుడి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ప్రముఖ సామాజికవేత్త ఢిల్లీ రమేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

ఈ సందర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో శ్రీను, శశి, రమేష్, పవన్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది

# గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జూన్ 24 (వార్త వేదిక సూర్య):-** గిరిజనులు, ఎరుకలు, యానాదులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిగారిని గిరిజన ఎమ్మెల్యేల బృందం కలిసి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులు, ఎరుకలు, యానాదుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా వేలాది మంది గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు లభించాయని తెలిపారు

రిజర్వేషన్లు అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర ద్వారా గిరిజన సమాజ చరిత్ర, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు

గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, భవిష్యత్తులో కూడా గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని గిరిజన ప్రజలకు పిలుపునిచ్చారు



## ఘనంగా గాయత్రి మాత జయంతి వేడుక

### గాయత్రీ జయంతి సందర్భంగా ఐదు కుండముల మహా గాయత్రి యజ్ఞం భక్తులకు అన్నదాన వితరణ

**దేవరకొండ జూన్ 24 (వార్త వేదిక సూర్య):-**



గాయత్రీ మాత జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి మండల గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో ఐదు కుండముల గాయత్రీ మహా యజ్ఞాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వింజమూరు చంద్రమౌళి మాట్లాడుతూ ఈరోజు చాలా పవిత్రమైన రోజు అని గాయత్రి మాత జయంతి తో పాటు దివి నుండి భువికి గంగామాత వచ్చిన రోజని అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి దంపతులను కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డిని వేదమంత్రాలతో ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాచేపల్లి వెంకటేశ్వర్లు,నూతన గంటి జగన్, మారం వెంకటేశ్వర్లు, గాజుల కుషాల్,ఎరుకొండ రాము, నేలపట్ల వాసు, నడ్డి.శంకర్, లచ్చి రామ్ నాయక్, వరలక్ష్మి, విజయలక్ష్మి, గాజుల వాణి, అజిత,తదితరులు పాల్గొన్నారు

## చందంపేట మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు

**దేవరకొండ జూన్ 24 (వార్త వేదిక సూర్య):-**



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అందుగుల సైదులు ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవరకొండ కౌన్సిలర్ పొట్ట మురళి, మరియు చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు తరి గోవర్ధన్ చాట్ల ప్రశాంత్ కొమ్ము ఉదయ్ లక్ష్మయ్య అంజి ఆనంద్ ప్రభాకర్ దేవరాజ్ సూరి తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
జూన్ 25, 2026
సంపుటి : 2 సంచిక : 36
Follow:

# ఎస్ ఐ ఆర్ టు కే రన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతం







## ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి..

**కల్వకుర్తి జూన్ 24 ( వార్తా వేదిక సూర్య):**

బుధవారం కల్వకుర్తి పట్టణ ఎమ్మార్వో ఇబ్రహీం ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సవరణ జూన్ 25 2026 నుండి ప్రారంభం నిర్వహిస్తున్నందున. ఇందులో భాగంగా కల్వకుర్తి పట్టణంలో బుధవారం ఉదయం 7:30 సమయంలో ఎమ్మార్వో కార్యాలయం నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు ఎస్ ఐ ఆర్ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ హైదరాబాద్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కల్వకుర్తి పట్టణంలోని ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి అనర్హులను జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25 2026 నుండి స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్యు మరేషన్ ఫారంలో మీ వివరాలను తెలియజేయండి. బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమర్ రేషన్ ఫారం ను పంపిణీ చేస్తారు. యొక్క పూర్తి సంబంధించిన వివరాలను నింపుటకు సాయం చేసి ఎన్యుమరేషన్ హారంలో తీసుకుంటారు. వారంలో మీ పూర్వ ఫోటో ప్రస్తుత ఫోటో జత చేసి పెట్టిన తేదీ ఆధార్ నెంబర్ మీ సమాచారాన్ని ఫోన్ నెంబర్ మీ తల్లిదండ్రులు మరియు మీ భాగస్వామి యొక్క వివరాలు వారికి తెల్పాలి. 2022లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జాబితాలోని మీ తల్లిదండ్రులు లేదా మీ గ్రాండ్ పేరెంట్స్ యొక్క వివరాలను ఎన్నో మారేషన్ ఫారంలో నింపవలసి ఉంటుంది. మీ ఓటు మీ బాధ్యత ఓట్ల జాబితాలో మీ వివరాలను అప్డేట్ చేసుకోవాలి. మరిన్ని వివరాలు బిఎల్ఓ మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించాలి అని ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం. కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ షేక్ . ఎక్సైసిఐ వెంకటరెడ్డి. కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్. ఎంఈఓ శంకర్ నాయక్. సూపరెంటెంట్ డాక్టర్ శివరాం. అగ్రికల్చర్ ఏవో. స్పెషల్ ఆఫీసర్ సురేష్. కల్వకుర్తి పట్టణంలోని కౌన్సిలర్లు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు మహిళలు ప్రత్యేకంగా ఎం జె పి బీసీ గురుకులలా విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.






## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జూమ్ 24 (వార్త వేదిక సూర్య):-**

చందంపేట మండలం తేల్దేవరపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,కేతావత్ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ గణేష్, తరి గోవర్ధన్, వడత్య బాలు , పల్లా లోహిత్ రెడ్డి, జగన్ చారి,తదితరులు పాల్గొన్నారు



## 'బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి'

**అర్వపల్లి, జూన్ 24 : (వార్తా వేదిక సూర్య )**

14 సంవత్సరాలు నిండిన బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను వంద శాతం అమలు చేయాలని జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్ర అధికారి డాక్టర్ ప్రసిద్ధ, జిల్లా క్వాలిటి మేనేజర్ డాక్టర్ భార్గవ్ అన్నారు. బుధవారం అర్వపల్లి పీహెచ్‌సీ పరిధిలో పర్యటించారు. నూతనంగా మంజూరైన పల్లె దవాఖాన నిర్మాణ పనులను, జాజిరెడ్డిగూడెంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో ఖుశ్రూ సెషన్ ను మానిటర్ చేసి వ్యాక్సినేషన్ రికార్డులు, కోల్డ్ చైన్ నిర్వహణ, వీజూ రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ నాయక్, సీహెచ్‌ఓ బిచ్చు నాయక్, ఏఎన్ఎం సైదమ్మ, ఆశ కార్యకర్త నాగమ్మ పాల్గొన్నారు.

## ఐదేండ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలి : డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్

**పెన్‌పహాడ్, జూన్ 24 : (వార్తా వేదిక సూర్య )**



పెన్‌పహాడ్ మండలం సింగారెడ్డిపాలెంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సూర్యాపేట జిల్లా ఉప ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ గాజుల చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను, వాటికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక కార్యక్రమాల నిర్వహణ, అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన స్క్రీనింగ్ వివరాలు, ఆన్‌లైన్ ఫాలో-అప్ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను నిరంతరం అప్‌డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ నెల 28వ తేదీ (ఆదివారం) జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమ ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పోలియో కార్యక్రమానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ వివరాలను పరిశీలించి, ఐదేళ్లలోపు పిల్లలందరికీ నూటికి నూరు శాతం పోలియో చుక్కలు అందేలా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అజాగ్రత్త వహించరాదని, క్షేత్రస్థాయిలో మైక్రో యాక్షన్ ప్లాన్ ప్రకారం పని చేయాలని తగు సూచనలు జారీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్లు జయశ్రీ, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఇందిర, నాగలక్ష్మి, నాగమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగొండలో సిటీ బస్సు సేవలు ప్రారంభం




- ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునీకరణ పనులకు మంత్రి వెంకట్‌రెడ్డి ప్రారంభం

**నల్లగొండ, జూన్ 24 : (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండలో సిటీ బస్సు సేవలను రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. బుధవారం కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణంలోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. సిటీ బస్సు సర్వీసులు చెరువుగట్టు--ఎస్‌ఎల్‌బీసీ మార్గంతో పాటు ధర్వేశిపురం నుండి దుప్పలపల్లి వరకు నడిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

నల్లగొండకు అదనంగా 30 బస్సులు కేటాయించడం జరిగిందని, 56 మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎస్‌ఎల్‌బీసీ వద్ద పెట్రోల్ పంపు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రెస్టారెంట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త



కౌంటర్లు, వెయిటింగ్ గార్డెన్, బాత్రూంలు, టాయిలెట్లు, ఆధునిక ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి రూ.83 కోట్ల రూపాయలతో తాగునీటి శుద్ధి (వాటర్ ఫిల్టర్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మోడల్ సిటీగా రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్ కవిత, రమేశ్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామకం

**నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )**



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.నకిరేకల్ మండల అధ్యక్షులుగా గాదగోని కొండయ్య , టౌన్ అధ్యక్షులుగా లింగాల వెంకన్న , కేతేపల్లి మండల అధ్యక్షులుగా ఎడ్ల ప్రవీణ్ , కట్టంగూర్ మండల అధ్యక్షులుగా సుంకరబోయిన వెంకన్న , నార్కట్‌పల్లి మండల అధ్యక్షులుగా గాయం శ్యామ్ సుందర్ రెడ్డి , చిట్యాల మండల అధ్యక్షులుగా జడల చిన్న మల్లయ్య , చిట్యాల టౌన్ అధ్యక్షులుగా ఎద్దులపూరి కృష్ణ ని నియమించటం జరిగింది. ఈ నియామక పత్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, ప్రతి పట్టణంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఓట్ల సవరణ కార్యక్రమం జరుగుతోందని, ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

"ఓటు అనేది ప్రజల మౌలిక హక్కు" అని పేర్కొంటూ, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే కార్యకర్తలను తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో చెరువులు, కుంటలపై వేలాది అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ, జూన్ 24 : (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో గల శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..

రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.

## 'నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు'

- జూలూరుపాడు ఎస్ఐ జీనత్ కుమార్ హెచ్చరిక

**జూలూరుపాడు, జూన్ 24 : (వార్తా వేదిక సూర్య )**

వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులను మోసగించేలా నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు ఎస్ఐ జీనత్ కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తనాలు, ఎరువులు విక్రయించే ప్రతి వ్యాపారి విధిగా వ్యవసాయ శాఖ జారీ చేసిన అధీకృత లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. దుకాణాల్లో ఉన్న స్టాక్ వివరాలను ప్రతిరోజూ రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన బిల్లులు, స్టాక్ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు.

ఎంఆర్పీకి మించి అధిక ధరలకు విక్రయించరాదని, రైతులు కోరిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే అధీకృత దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు ప్రతి దానికి తప్పనిసరిగా రసీదు అడిగి తీసుకోవాలన్నారు.

# దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా రద్దు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

**-- కేంద్ర ప్రభుత్వమే దళిత క్రైస్తవుల పక్షాన సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ కి వెళ్ళాలి**

**-- 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలి**

**-- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్**



**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :-** 2026 మార్చి 24న దళితులు క్రైస్తవాన్ని స్వీకరిస్తే రాజ్యాంగపరమైన హక్కులు, ఎస్సీ హోదా రద్దవుతుందని సుప్రీంకోర్టు 33 పేజీల తీర్పు కోట్లాదిమంది దళితుల గుండెపై దాడి చేసిందిని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15,16 ,25లను హత్య చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు విమర్శించారు. బౌద్ధం, సిక్కు మతాలలోకి వెళితే రాజ్యాంగ హక్కులు యధావిధిగా ఉన్నప్పుడు కేవలం క్రైస్తవంలోకి వెళితే మాత్రమే రాజ్యాంగ హక్కులు, చట్టాలు రిజర్వేషన్లు ఎందుకు లేకుండా పోతాయని ఈ తీర్పుపై కేంద్రం సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ కు వెళ్లి రాజ్యాంగ హక్కులు దళిత క్రైస్తవులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలోని తిరందాసు గోపి మీటింగ్ హాల్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని " కోరుతూ " జిల్లా సదస్సు " కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం అధ్యక్షతన జరగగా ఈ జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి కాకుండా మత విశ్వాసాల ఆధారంగా ఈ తీర్పు వెలువడిందని అన్నారు. ఈ తీర్పు సామాజిక న్యాయం, రాజ్యాంగ లక్ష్యాల మీద కూడా దాడి చేసిందన్నారు. కులం పుట్టుకతో వస్తుందని

తనకు నచ్చిన మతాన్ని స్వీకరించటం విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా వస్తుంధన్నారు. మతం ఆధ్యాత్మిక విశ్వాసమని, కులం సామాజిక వంశపారంపర్యంగా కొనసాగుతున్న ఒక అవిభాజ్యమైన ప్రక్రియ అని తెలిపారు. క్రైస్తవంలోకి వెళ్లినవారిలో దళితులు మాత్రమే కులవివక్ష, అంటరానితనానికి ఎందుకు గురవు తున్నారో చెప్పాలన్నారు. దళిత పాస్టర్లే ఎందుకు దౌర్జన్యాలకు దాడులకు, హత్యలకు గురవుతున్నారని ప్రశ్నించారు.

క్రైస్తవం పుచ్చుకున్నంత మాత్రాన కులవివక్ష, అంటరానితనం పోవట్లేదనే రుజువులు అనేక ఉన్నాయని అన్నారు. ఒకవేళ అదే అయితే 1985లో కారంచేడులో దళితులను హత్య చేసిన సంగతి ఏమిటి? వారందరూ దళితులు క్రైస్తవులు కూడా అయినప్పటికీ మతం పేరుతో దాడి జరగలేదని కేవలం కులం పేరుతోనే దాడి హత్యలు జరిగాయని గుర్తు చేశారు. 1991లో చుండూరులో హత్యకు గురైన వారందరూ దళితులేనని, వారు క్రిస్టియన్ విశ్వాసాలతో ఉన్నారు. అయినా దారుణ హత్యజరిగిందన్నారు. మత విశ్వాసాల ఆధారంగా కాకుండా తాను పుట్టిన కులం ఆధారంగా వివక్షను, దాడులను, అత్యాచారాలను, హత్యలను ఎదుర్కొంటున్న పరిస్థితి నేటికీ కొనసాగుతుందన్నారు. అగ్రకులాల్లో పుట్టి క్రైస్తవాన్ని పుచ్చుకున్న వారు తమ సామాజిక హోదాగా ఉన్నత కులం ఆధారంగానే గౌరవించబడుతున్నారని మతం మారినప్పటికీ చర్చిలు కూడా కులాల వారిగా ఉంటున్నాయని చర్చిలలో కూడా స్వకుల వివాహాలు జరుగుతున్నాయని చెప్పారు. దళితులు 15శాతం రిజర్వేషన్ పొందుతున్న వారు దళితులు క్రైస్తవం పుచ్చుకుంటే 1శాతానికి వారి రిజర్వేషన్ కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మతంలో గుడిలోకి రానీయకపోయినా, బడిలో చదువుకోనీయకపోయినా విద్య పరంగా, వైద్య పరంగా క్రిస్టియన్ మిషనరీ స్కూల్స్, మిషనరీస్ హాస్పిటల్స్, చర్చిలు సంపూర్ణంగా దళితుల్ని చేరదీశాయని తెలిపారు. ఎల్లయ్య అనే పేరిట దళితుడు హిందూ సమాజంలో ఉంటే ఎల్లిగాడు అని అవమానిస్తున్న స్థానంలో చర్చికి వెళితే ఏలియా అని పిలువబడుతున్నాడని గుర్తు చేశారు. మతం మారినంత మాత్రాన తమ బ్రతుకులు మారడం లేదని, వారు ఎదుర్కొశీటున్న కులవివక్ష పోవడం లేదన్నారు. బీసీలు 27% రిజర్వేషన్ ఓసీలు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పొందుతున్నారు క్రిస్టియన్ మతాన్ని స్వీకరిస్తే ఆ రిజర్వేషన్ నుండి వాళ్ళు దూరం కావట్లేదన్నారు. కానీ దళితులు మాత్రమే క్రైస్తవంలోకి వెళితే ఆ రిజర్వేషన్ వాళ్ళు కోల్పోవాల్సి రావడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ గుడిలోకి రానివ్వరు అక్కడ చర్చిలోకి పోనివ్వరు దళితుల బ్రతుకులకు భరోసా ఎలా అన్నారు. బ్రదర్ అనిల్ కుమార్, బ్రదర్ సతీష్ కుమార్ లు లక్షలాది మందితో సభలు నిర్వహిస్తున్నారు వారిపై ఏ రకమైన దాడులు, దౌర్జన్యాలు జరగలేదు. కేవలం గ్రామ సీమల్లో దళిత పాస్టర్లుగా ఉన్న వారి పైన మాత్రం దాడులు, దౌర్జన్యాలు, హత్యలు కొనసాగుతున్నాయని అంటే కులం కారణం కాదా అని అన్నారు. కేంద్ర బిజెపి సర్కార్ 12 ఏళ్ల పరిపాలన కాలంలోనే దళితులపై దాడులు, దౌర్జన్యాలు 300 రెట్లు పెరిగాయన్నారు కేంద్ర ప్రభుత్వ అడ్డదండలతోనే ఈ దౌర్జన్యాలు కొనసాగుతున్నాయన్నారు. బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటం చేయకుండా దళితుల హక్కులు రక్షించుకోలేమని చెప్పారు. 2018 లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దేశంలో ప్రతీ పౌరుడు ఐక్యంగా ఉద్యమించిన ఫలితంగా ఆ తీర్పు వెనక్కి తీసుకోబడిందన్నారు. అదే స్ఫూర్తితో 2026 మార్చి 24న వచ్చిన తీర్పును వెనక్కి తీసుకునేవరకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో 1) మార్చి 24న వెలువడించిన సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వమే రాజ్యాంగ స్ఫూర్తితో సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ కి వెళ్ళాలని 2) రాజ్యాంగ విరుద్ధంగా 1950 లో తెచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను రద్దు చేయాలని 3)కేజీ బాలకృష్ణన్ కమిషన్ నివేదికను బహిర్గతపరచాలని 4) దళిత క్రైస్తవుల పైన జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను అరికట్టాలనీ 5)దళిత క్రైస్తవులు రాజ్యాంగాన్ని బైబిల్ 2చేతుల్లో పట్టుకొని రాజకీయ చైతన్యం ద్వారా చర్చిలో ప్రార్థన, రోడ్ పై శాంతియుత ప్రదర్శన నిర్వహించాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, పిఎంసి రాష్ట్ర కార్యదర్శి సురుపంగ శివలింగం, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్ర సుదర్శన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు గ్యార అశోకు, అబ్దుల్లాపురం వెంకటేష్, వడ్డేపల్లి యాదగిరి, పాపగళ్ళ లింగస్వామి, పాస్టర్లు కే దినాకర్, కొండపురం పౌల్, క్రిస్టోఫర్, బి. ప్రేమ్ కుమార్, ప్రకాష్, జాన్, పీటర్ బాబు, యాదగిరి, సునీత తదితరులు పాల్గొన్నారు.




## గ్యాస్ పైలెట్ ఈదులకంటి లక్ష్మణ్‌పై పెంపుడు కుక్క దాడి

**- తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలైన గ్యాస్ పైలెట్ ఈదులకంటి లక్ష్మణ్**

**- యజమాని మేఘన నిర్లక్ష్యంతో దాడి జరిగిందని ఆరోపణ**

**- బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బాధితుడి డిమాండ్**



**మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 24 (వార్త వేదిక సూర్య) :** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కపల్లి గ్రామ సమీప ఆర్గాన్ నాంది కాలనీలో గ్యాస్ డెలివరీకి వెళ్లిన గ్యాస్ పైలెట్ ఈదులకంటి లక్ష్మణ్‌పై పెంపుడు కుక్క దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం మేరకు, కాలనీలోని మేఘన ఇంటికి గ్యాస్ సిలిండర్ అందించేందుకు బెల్ కొట్టి గేట్ తెరిచి లోపలికి వెళ్లగానే గొలుసు లేకుండా వదిలిన పెంపుడు కుక్క ఒక్కసారిగా అతనిపై దాడి చేసింది. కుక్క దాడి చేస్తున్న సమయంలో ఇంటి యజమాని అడ్డుకోకుండా చూస్తూ ఉండిపోయారని లక్ష్మణ్ ఆరోపించాడు. సుమారు 15 నుంచి 20 నిమిషాల పాటు కుక్కతో ప్రాణపణంగా పోరాడిన అనంతరం బయటపడిన ఆయన చేతులు, నడుము భాగాల్లో తీవ్ర గాయాలపాలయ్యాడు.గాయాల తీవ్రత కారణంగా రెండు నెలలుగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. ఇప్పటికే వైద్య చికిత్స కోసం రూ.50 వేలకుపైగా ఖర్చు చేసినప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటన అనంతరం సహాయం కోరగా మేఘన నిర్లక్ష్యంగా స్పందిస్తూ "పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకో, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో" అని సమాధానం ఇచ్చినట్లు ఆరోపించాడు. తనకు న్యాయం చేయడంతో పాటు గ్యాస్, ఆన్‌లైన్ డెలివరీ సిబ్బంది భద్రతను విస్మరించి పెంపుడు కుక్కలను అదుపులో ఉంచని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బాధితుడు ఈదులకంటి లక్ష్మణ్ అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాడు.

## రామన్నపేట--అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



**రామన్నపేట,జూన్ 24(వార్త వేదిక సూర్య) :** రామన్నపేట--అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును తక్షణమే పునరుద్ధరించి విద్యార్థుల రవాణా సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించి విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా రామన్నపేట--అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ రూట్ పరిధిలోని 9 గ్రామాలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల్లో చదువుకుంటున్నప్పటికీ, మండల కేంద్రానికి కనీస రవాణా సౌకర్యం లేక విద్యాభ్యాసానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విమర్శించారు. ప్రతిరోజూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో ఒక్కో విద్యార్థి రోజుకు సుమారు రూ.100 వరకు ఖర్చు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారంగా మారిందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం (డీఎం ఆఫీస్) ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ది అక్షిత, మండల నాయకులు పిట్టల నవీన్, అప్పం అభిరూప్, బూడిద యశ్వంత్, ముక్కిడి ప్రవీణ్, తుర్కపల్లి లోకేష్, అభినవ్, శ్రావ్య, అనుప్రియ, హారిక తదితరులు పాల్గొన్నారు.

## 25న సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంను జయప్రదం చేయండి

**- తుర్కపల్లి సురేందర్**



**వలిగొండ: జూన్ 24 (వార్తా వేదిక సూర్య)** కార్మికుల అండ దండ ఉద్యోగకార్మిక సంగం సీఐటీయూ వలిగొండ మండలజనరల్ బాడీ సమావేశం గురువారం వలిగొండ వ్యవసాయమార్కెట్ యార్డ్ లో నిర్వహించడం జరుగుతుంది అని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి తుర్కపల్లి సురేందర్ కార్మికుల కు పిలపునిచ్చారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడు తూ కేంద్రం లో ని బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్ ల ను తీసుకోచ్చి కార్మికుల హక్కులు ను పూర్తిగా రద్దు చేసి కార్మికుల గొంతు కోసింది అని విమర్శించారు. ఈ కోడ్ ల వల్ల పెట్టుబడు దారుల కు లాభం జరిగి కార్మికులు జీవిత కాలం శ్రమ దోపిడీ కి గురైతారని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారం లో కి వచ్చి రొండున్నారా సంవత్సరాలు గడుస్తున్నపటికి ఎన్నికల ముందు కార్మికుల కు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి, కార్మికుల సమస్య లు పరిష్కరిచడం లో విఫలం అయ్యారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేకవిధానాలు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికుల కు పిలపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భవన నిర్మాణకార్మిక సంగం జిల్లా ఉపా ధ్యక్షులు రాధారపు. మల్లేశ,రాంనర్సయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో సందడి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి

**- నూతన వధూవరులకు ఆశీర్వాదాలు**





**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :-** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ యేల్లంల సంజీవరెడ్డి బుధవారం పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికుల ఇళ్లలో జరిగిన శుభకార్యాలకు హాజరయ్యారు. ఘట్‌కేసర్, ఆత్మకూరు మరియు మోటకొండూరు మండలాల్లో జరిగిన వివాహ, నిశ్చితార్థ వేడుకల్లో ఆయన పాల్గొని కాబోయే నూతన వధూవరులను, నూతన దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఘట్‌కేసర్‌లో ఘట్‌కేసర్‌లోని నారాయణ గార్డెన్స్‌లో జరిగిన మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్ మేనకోడలు 'శాలిని' వివాహ వేడుకకు సంజీవరెడ్డి హాజరై, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.ముత్తిరెడ్డిగూడెంలో మోటకొండూరు మండలం మూత్తిరెడ్డిగూడెంలోని ఏ కే అర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన చామపూర్ గ్రామ పాస్టర్ ఎర్ర జాషువా కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరులో ఆత్మకూరు మండల కేంద్రంలోని వై బి ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన చామపూర్ గ్రామానికి చెందిన వల్లాల ఉప్పలయ్య కుమార్తె ఎంగేజ్మెంట్ (నిశ్చితార్థం) వేడుకకు ఆయన హాజరై, కాబోయే దంపతులను దీవించారు. ఈ కార్యక్రమాల్లో యేల్లంల సంజీవరెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సందడి చేశారు. చామపూర్ గ్రామ సర్పంచ్ వాకిటి లింగారెడ్డి, చామపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి సంజీవరెడ్డి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వల్లల నవీన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి అనిల్ కుమార్ రెడ్డి, చామపూర్ గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు ఆయన వెంటే ఉండి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
జూన్ 25, 2026
సంపుటి : 2, సంచిక : 36
Follow:




## ప్రభుత్వ పాఠశాలలో ఊపందుకుంటున్న నూతన అడ్మిషన్లు



**మోత్కూరు, జూన్ 24 ( వార్త వేదిక సూర్య):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోజు రోజు కు అడ్మిషన్ సంఖ్య పెరుగుతోంది. ఈనెల 15 నుంచి ప్రారంభమైన పాఠశాలలు నాటినుండి నేటి వరకు 105 అడ్మిషన్లు చేరాయి. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధ్యాయుల కృషి ఫలితంగా 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించడంతో తల్లిదండ్రులను పాఠశాలల పట్ల నమ్మకం పెరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో పాఠశాలలో అడ్మిషన్ ఇంకా పెరగడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్, ఉపాధ్యాయులు రాంప్రసాద్, రామకృష్ణ ప్రవీణ్, పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీలో బాలికలకు అవగాహన



**మోత్కూరు, జూన్ 24 ( వార్త వేదిక సూర్య):** ఆడపిల్లలకు వయసు రీత్యా సంభవించే మార్పులకు అనుగుణంగా వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక, శారీరక మార్పులు, పోషకాహారాల విలువలు పాటించవలసిన అంశాలపై స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్ఎం నాగమణి అవగాహన కల్పించారు బుధవారం ఆ పాఠశాలలో యూనిసెఫ్ ప్రాజెక్టులో భాగంగా మహిత సంస్థ సహకారంతో సంస్థ ఆధ్వర్యంలో హెల్త్, హైజిన్ పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల యాదమ్మ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో స్ఫోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య, ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, ఉపాధ్యాయులు ఎం సుజాత, కి వసుంధర, పి గాంధీ లక్ష్మి, ఏ జ్యోతి, అనిత ,లక్ష్మీదేవి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేత




**రామన్నపేట,24 జూన్ (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో పాసైన విద్యార్థులందరికీ మరియు ప్రధమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరికీ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజన్ బాబు పాల్గొని మాట్లాడుతూ కార్పోరేట్ స్కూళ్లకు కు దీటుగా గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉతీర్ణత శాతం పెరిగి, విద్యార్థులు మంచి నైపుణ్యం సాదిస్తున్నారని, వారికి మరింత ప్రోత్సహం కల్పిస్తే మంచి మార్కులతో జిల్లా, స్టేట్ ర్యాంక్ లు వచ్చే అవకాశం ఉన్నదని, అందుకోసమే దాతలు ముందుకొచ్చి తగు సహయ సహకారాలు, విద్య కు సంబందించిన సామాగ్రి అదించి ఊరుకు, స్కూల్ కు మంచి పేరుప్రతిష్టలు వస్తాయని తెలిపారు. బెస్ట్ సేవా సొసైటీ ఉపాధ్యక్షులు మిర్యాల రామకృష్ణ సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహకంగా అభినందన సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉపేందర్ జి ఆర్గనైజర్ వేముల సైదులు ఉపాధ్యాయులు భద్రయ్య , శ్రీనివాసరావు , శేఖర్ రెడ్డి,రమేష్ , జ్యోతి , విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ పూర్‌లో ప్రాథమికోన్నత పాఠశాల పునః ప్రారంభం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పీ సీఈవో గ్రంథాలయ చైర్మన్
- గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్‌ను అభినందించిన ఉన్నతాధికారులు, నాయకులు,

**భువనగిరి జూన్ 24/వార్త వేదిక సూర్య :-** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పునః ప్రారంభ వేడుకలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో శోభారాణి జిల్లా విద్యాధికారి బిక్షపతి జిల్లా గ్రంధాల చైర్మన్ అవేజ్ చిస్తి, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరై పలు తరగతి గదులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలను సొంత ఖర్చులతో అభివృద్ధి చేయడం సర్పంచ్ సంతోష్ శ్రీనివాస్ కు అభినందించారు. ఇలాంటి పాఠశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంతోషా శ్రీనివాస్ మాట్లాడుతూ వారి దాదాపు 16లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాల కు దీటుగా కంప్యూటర్ ల్యాబ్, ఎల్ ఈ డి డిజిటల్ క్లాస్ స్క్రీన్ లు, వైఫై ఎఐ కెమెరా లు అదునాతన టాయిలెట్లు, అర్ ఒ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ లు,మొక్కలు నాటించడం, అందమైన గ్రీనరీ ఏర్పాటు, క్రీడా సామాగ్రి, తరగతి గదులలో విద్యా విజ్ఞాన చిత్రపటాలు, సమావేశ వేదిక ఏర్పాటు,నూతన నాణ్యమైన ఫర్నిచర్, విశాలమైన వంటగది రూపకల్పన,ఆటో సౌకర్యం, అదనపు వాలంటీర్ ను నియమిం చడం,తదితర ఎన్నో అత్యున్నత ప్రమాణాలతో పునరుద్ధరించి విద్యార్థుల సంఖ్య ఎంతో గణనీయంగా పెంచడం జరిగింది.. .వాటికి సంబందించిన ప్రారంభోత్సవ వేడుక ను ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిధ హాజరైన ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో , మండల విద్యాధికారి రంగరాజన్ , ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఏ ఏ పి సి చైర్మన్ ఉ వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు, మహిళ లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






### రఘునాథపురం వెంకటేశ్వర ఆలయం లో పుష్కర బ్రహ్మోత్సవం

# వైభవంగా శ్రీనివాసుని తిరు:కళ్యాణం





**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :-** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవముగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస్ ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీమాన్ చక్రవర్తుల అళహాసింగారా చార్యులు నేతృత్వ ములో యజ్ఞ ఋత్వికుల వేదమంత్రో చనాలతో తిరు:కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా సన్నాయి మేళ తాళాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవంలో రఘునాథపురం తో పాటు హైదరాబాద్ నుండి వచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణశీ అనంతరం శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం చే అన్న సంతర్పణ అన్నప్రసాద వితరణ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం కల్యాణ మహోత్సవానికి ధన వస్తురూపమైన సహకరిం చిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి అభినందించారు, కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది రామదాసు, ఉత్సవ కమిటీ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు, ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చేసిన ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఆలయ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో భక్తుల గోవింద నామ స్మరణతో మారుమోగింది, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం కనులారా తిలకించి భక్తులు తన్మయత్వం పొందారు తరించారు అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలను స్వీకరించి శ్రీ స్వామివారి అనుగ్రహం కు పాత్రులు అయినారు సాయంత్రం శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవం రఘునాథ పురవీధులలో అత్యంత వైభవంగా భక్తుల గోవింద నామస్మరణతో మహిళల కోలాట భజనలతో రఘునాథపురవీధులలో గరుడ వాహనంపై గ్రామోత్సవం ఊరేగింపు కార్యక్రమం కనుల పండుగగా జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు వివిధ గ్రామాలనుంచి వచ్చేసిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై వినతి




**రామన్నపేట ,24జూన్ ( వార్త వేదిక సూర్య ) :** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు రైల్వే భవన్‌లో గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) అధ్యక్షతన నిర్వహించిన రైల్వే సర్వసభ్య సమావేశంలో మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. వినతి పత్రం లోని ప్రధాన డిమాండ్లు గా కరోనా సమయంలో నిలిపివేయబడిన నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ మరియు డెల్టా ఫాస్ట్ ప్యాసింజర్ రైళ్లను తక్షణమే రామన్నపేట రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని,రామన్నపేట,చిట్యాల, వలిగొండ,నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి.ప్రయాణికుల అవసరాల దృష్ట్యా అన్ని స్టేషన్లలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. ఉరుమడ్ల -- నాగారం ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపట్టాలి.ఎల్‌సీ నంబర్ 22 మరియు 23 వద్ద అండర్‌పాసులు నిర్మించి వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అన్ని రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను మెరుగుపరచాలి. స్టేషన్లకు అనుసంధానంగా మెరుగైన రహదారులు అభివృద్ధి చేయాలి. రిజర్వేషన్ కౌంటర్లు మరియు యూటీఎస్ టికెట్ కేంద్రాలను అందుబాటులో ఉంచాలి.రైళ్ల రాకపోకలకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ మరియు డిజిటల్ డిస్ప్లే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి.మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆధునిక మరుగుదొడ్లు నిర్మించాలి.గుంటూరు డివిజన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం చేసిన అంశంతో పాటు ఇతర రైల్వే సంబంధిత ప్రజా సమస్యలపై వనం హర్షిని చంద్రశేఖర్ మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీలు అధికారులతో చర్చించి వినతిపత్రం సమర్పించడం జరిగింది.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**